RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా అర్బ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి161 పేజీలు 04బుధవారం26 నవంబర్2025

# 27 మున్సిపాలిటీలు జీహెచ్ఎంసీలో విలీనం..

**మన సాక్షి గొంతుక డెస్క్** రాష్ట్రంలో పట్టణీకరణ వేగం పెరిగిన నేపథ్యంలో.. హైదరాబాద్ చుట్టూ ఉన్న అనేక మున్సిపాలిటీలు/కార్పొరేషన్లను జీహెచ్ఎంసీలో విలీనం చేయాలని మంత్రివర్గం చారిత్రక నిర్ణయం తీసుకుంది. 'ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్)'ను ఆనుకుని ఉన్న 27 మున్సిపాలిటీలు/కార్పొరేషన్లను జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకురావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది.విలీనం కానున్న ముఖ్య ప్రాంతాల్లో.. పెద్ద అంబర్‌పేట్, జల్‌పల్లి, శంషాబాద్, తుర్కయంజాల్, మణికొండ, నార్సింగి, ఆదిభట్ల, తుక్కుగూడ, మేడ్చల్, నాగారం, దమ్మాయిగూడ, పోచారం, ఘట్‌కేసర్, గుండ్లపోచంపల్లి, తూంకుంట, కొంపల్లి, అమీన్‌పూర్, బడంగ్‌పేట్, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట్, బోడుప్పల్, నిజాంపేట్, దుండిగల్, బొల్లారం, తెల్లాపూర్, ఫిర్జాదిగూడ, జవహర్‌నగర్ ఉన్నాయి.






# పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

## మూడు దశల్లో సర్పంచ్ ఎన్నికలు

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. 12,760 గ్రామాలకు, లక్షా 13 వేల 534 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆమోదం తెలిపింది.డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కముదిని వెల్లడించారు. ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. 2 గంటల నుంచి కౌంటింగ్ ఉంటుందని చెప్పారు. ఈరోజు నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినట్లు తెలిపారు.



# తెలుగు రాష్ట్రాల్లో చలి తగ్గుముఖం

**మన సాక్షి గొంతుక డెస్క్** తెలుగు రాష్ట్రాల్లో చలిగాలుల తీవ్రత తగ్గుముఖం పడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో రాత్రి పూట నమోదయ్యే కనిష్ట ఉష్ణోగ్రతల్లో స్వల్ప మార్పు కనిపిస్తోంది. గత వారం వరుసగా చలిగాలులు వీచి పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 10–12 డిగ్రీల వరకు పడిపోగా, ఇప్పుడు పరిస్థితి కొంత మెరుగుపడింది. దీంతో ప్రజలు కొంత ఉపశమనం పొందుతున్నారని వాతావరణ అధికారుల నివేదికలు చెబుతున్నాయి.హైదరాబాద్‌లో కనిష్ట ఉష్ణోగ్రత 19 డిగ్రీల సెల్సియస్గా నమోదైంది.

# మహిళలకు ఆపదలో కొత్త హెల్ప్‌లైన్ ..

**మన సాక్షి గొంతుక డెస్క్** జాతీయ మహిళా కమిషన్ మహిళల భద్రత కోసం కీలక నిర్ణయం తీసుకుంది. మహిళలకు 24 గంటలు అందుబాటులో ఉండే కొత్త హెల్ప్‌లైన్ నంబర్–14490ను ప్రారంభించింది.హింసించడం, వేధించడం, ఇంబ్బందులకు గురి చేయడం ఇలా మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్న వెంటనే.. 14490 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని పేర్కొంది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రతి మహిళ, యువతులు ఈ నంబర్‌ను సంప్రదించి తాము ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేయవచ్చని పేర్కొంది. కాల్ చేసిన కొద్ది నిమిషాల్లోనే.. మీరు ఎక్కడున్నా.. ఎలాంటి ఆపదలో ఉన్న హెల్ప్‌లైన్ సిబ్బంది సహాయం చేస్తారని తెలిపింది.




# అయోధ్య రామాలయంపై కాషాయ జెండా ఎగురవేసిన ప్రధాని మోదీ

**మన సాక్షి గొంతుక డెస్క్** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం అయోధ్యలోని రామమందిరంపై కాషాయ జెండాను ఎగురవేశారు. ఈ చర్యతో ఆలయ నిర్మాణం అధికారికంగా పూర్తయినట్లుగా ప్రకటించారు.ధర్మ ధ్వజం' అని పిలిచే ఈ పది అడుగుల ఎత్తైన జెండాపై సూర్యుని చిత్రం, 'ఓం' అక్షరాలు, కోవిందార వృక్షం చిత్రం ఉన్నాయి.ఈ పవిత్ర జెండా గౌరవం, ఐక్యత, సాంస్కృతిక కొనసాగింపు సందేశాన్ని అందిస్తుందని, ఇది రామరాజ్య ఆదర్శాలను ప్రతిబింబిస్తుంది అని ప్రధానమంత్రి కార్యాలయం ముందుగా ఒక ప్రకటనలో తెలిపింది.



# తొలి బ్యాటరీ సోలార్ ఎనర్జీ స్టోరేజ్



మన సాక్షి గొంతుక డెస్క్ పగటిపూట ఉత్పత్తయ్యే సోలార్ పవర్‌లో వినియోగించని విద్యుత్తును ఉచితంగా గ్రిడ్‌కు సరఫరా చేయ కుండా, బ్యాటరీలో నిల్వ చేసుకొని, అవ సరమైనప్పుడు వాడుకునేలా 'బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ (బీఈఎస్ఎస్)' రాష్ట్రంలో తొలిసారిగా సింగరేణిలో ప్రారంభం కాబోతుంది.

# యూనిటీ మార్చిలో మంచిరియల్ జిల్లా యువకులు



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిర్యాల :భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు హైదరాబాదు నుంచి ప్రారంభమైన యూనిటీ మార్చ్ గుజరాత్ సర్దార్ పటేల్ యూనిటీ విగ్రహం వరకు కొనసాగి ముగుస్తుంది. ఈ యూనిటీ మార్చ్ లో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొలిశెట్టి అశ్విన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ లు పాల్గొన్నారు ఈ సందర్భంగా అశ్విన్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఎంపిక చేయబడిన ప్రతినిధులు మాత్రమే పాల్గొంటున్నారని అన్నారు. ఈ దేశానికి సర్దార్ పటేల్ చేసినటువంటి సేవలను ఈ సంవత్సరం మొత్తం కూడా ప్రజలకు తెలిసే విధంగా భారత ప్రభుత్వము కార్యచరణ రూపొందించిందని అన్నారు ముఖ్యంగా ఆనాడు మన తెలంగాణ ప్రాంతము నిజాం చేతిలో మన ప్రజలు అనిచివేయబడి బానిసలుగా ఉంటే దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం వస్తే తెలంగాణకు మాత్రం 1948 సెప్టెంబర్ 17న సర్దార్ వల్లభాయ్ పటేల్ యొక్క చొరవతో స్వాతంత్రం వచ్చిందని అన్నారు సర్దార్ పటేల్ చొరవతో తెలంగాణ ప్రజలు స్వేచ్ఛవాయులు పీల్చుకున్నారని సర్దార్ పటేల్ తెలంగాణకు పెద్దన్న పాత్ర పోషించాడని ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు.

# ఇందిరమ్మ చీరల పంపిణీ



తిరుమలాయపాలెం, నవంబర్ 24//మన సాక్షి గొంతుక న్యూస్//తిరుమలాయపాలెం మండలంలోని సుబ్లేడు గ్రామపంచాయతీ పరిధిలోని రేఖ్య తండాలో కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య వీరన్న నివాసితులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. తండా వాసులు మాజీ సర్పంచ్ వీరన్న చీరలను అందించడం గర్వకారణంగా ఉందని తెలిపారు. స్థానికులు ఆయన సర్పంచ్‌గా ఉన్న సమయంలో తండాకు, గ్రామానికి వివిధ అభివృద్ధి పనులు చేయించారనీ సత్కరించారు. భూక్య వీరన్న మాట్లాడుతూ, గ్రామాభివృద్ధి పై తన కృషి కొనసాగుతుందని, ప్రజల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ సమర్పితంగా పని చేస్తానని చెప్పారు. చీరల పంపిణీ కార్యక్రమంలో స్థానిక మహిళలు, యువకులు సానుకూలంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామ వాసులందరి మధ్య సౌహార్దాన్ని పెంపొందించడంలో సహాయమైంది. భూక్య వీరన్న ఆరాట భరితంగా గ్రామ అభివృద్ధి పథకాలు ముందుకు తీసుకువెళ్ళుతారని హామీ ఇచ్చారు. స్థానికులు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ, ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. భూక్య వీరన్న సర్పంచ్ గా ఉన్న కాలంలో గ్రామంలోని పురాతన రోడ్లు, పల్లెల్లో డ్రైనేజీ వ్యవస్థ, వంటి విభిన్న అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేశారు. ఆయన ప్రణాళికల ప్రకారం, త్వరలో మరిన్ని సామాజిక కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత, స్థానికులు ఆయనకు ప్రత్యేకంగా హృదయపూర్వక అభినందనలు తెలిపారు

# పాలకవీడు మండల రిజర్వేషన్ల పట్ల పునఃపరిశీలన చేయాలి...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 25 హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఇటీవల ఆర్డిఓ కార్యాలయం కేంద్రంగా ఏర్పాటు చేసిన రిజర్వేషన్ల ప్రక్రియలో బీసీలకు జరిగిన అన్యాయం పట్ల అధికారులు పునః పరిశీల చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు.మంగళవారం నాడు హుజూర్నగర్ లోని ఆర్డీవో కార్యాలయం ముందు బీసీ హక్కుల సాధన సమితి మరియు బీసీ జేఏసీల ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ప్రసంగిస్తూ.తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని పలు బీసీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళనలు జరుపుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం 22 శాతం బీసీ రిజర్వేషన్తో ముందుకెళ్లాలని నిర్ణయించిన నేపథ్యంలో అప్పటికే బీసీ లకు ఎంతో అన్యాయం జరుగుతున్నప్పటికీ బీసీలు నిరసన తెలియజేస్తూ ఆందోళన కొనసాగిస్తూ జీవో నెంబర్ 46 ప్రతులను దగ్ధం చేస్తూ తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తున్న తరుణంలో సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలంలో మరింత చిత్రమైన పరిస్థితి నెలకొన్నదని మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉండగా కనీసం బీసీలకు ఒక్క స్థానాన్ని కూడా రిజర్వేషన్ ద్వారా కేటాయించలేదని అందువల్ల చేసిన తప్పిదాన్ని గమనించి జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పాలకవీడు మండల రిజర్వేషన్లు మరొకసారి పునః పరిశీలన చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, జిల్లా గౌరవాధ్యక్షుడు చిలకరాజు శ్రీను జిల్లా సహాయ కార్యదర్శి కొమ్రరాజు వెంకట్ బీసీ జేఏసీ నాయకులు అవిరేండ్ల నాగేంద్రబాబు, బీఎస్పీ నాయకులు కొండమీది నరసింహారావు అమరారపు వెంకటేశ్వర్లు కొండా నాయక్ సజ్జాపురం మాజీ సర్పంచ్ నరసింహ బీసీ హక్కుల సాధన సమితి పాలకీడు మండల అధ్యక్షుడు పేరూరి నాగయ్య సోమగాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అమ్మితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక నవంబర్ 25 హైదరాబాద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో డబుల్ బెడ్ రూమ్ ఒకటి ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అమ్మితే లబ్ధిదారులపై పిఓటి యాక్ట్ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి పీవీ గౌతమ్ హెచ్చరించారు. గత కొంతకాలంగా ఈ తతంగం జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అమ్మిన ఇళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇండ్లను అద్దెకు ఇచ్చిన కేటాయింపులు రద్దు చేస్తామని ఆయన అన్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ఇప్పటికే సర్వే పూర్తి అయిందని త్వరలో జిల్లాలను కూడా పరిశీలిస్తామని ఎండి గౌతమ్ తెలిపారు. కొల్లూరు రాంపల్లి గండి మైసమ్మలో కొన్ని ఇండ్లను లబ్ధిదారులు 20 నుండి 30 లక్షలకు అమ్ముతున్నట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి ఆ ఇళ్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన మీడియాకు తెలిపారు.

# ఇంటి పన్నుల ఫిర్యాదుల పై కార్పొరేషన్ అధికారుల పరిశీలన



మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణంరామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ అరుణశ్రీ మేడం గారి ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం అధికారులు కార్పొరేషన్ పరిధిలోని సప్తరి కాలనీ ఐబి కాలనీ మేడిపల్లి ఎక్స్ రోడ్ రాంనగర్ ఏరియాలో ప్రాపర్టీ టాక్స్ రివైజ్ కై భవనాల కొలతలను నమోదు చేసుకున్నారు మరియు ప్రాపర్టీ టాక్స్ పై ఫిర్యాదు చేసుకున్న అర్జిదారు భవనాలను పరిశీలించి వాటి కొలతలను తీసుకోవడం జరిగింది.. ప్రాపర్టీ టాక్స్ పై సందేహాలు ఉన్న ఎడల నేరుగా ఆఫీసులో ఫిర్యాదు చేసుకోవాలని అధికారులు కోరారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఆర్వో ఆంజనేయులు ఆర్ ఐ లు ఓ శంకర్రావు, కాజా వార్డ్ ఆఫీసర్ సుప్రియ పాల్గొన్నారు

# లబ్ధిదారులకు అందజేసిన తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్.



మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణంమంగళవారంజరిగిన కార్యక్రమంలో రామగుండం లోని పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వంసీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అపర్ణాస్తం అందించాలని సంకల్పంతో పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం కోసం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ చేతులమీదుగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది..

# రక్త దానం చేసిన యువకుడు



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ఓ మహిళ ఆరోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసర పరిస్థితిలో రక్తం అవసరం అవడంతో మల్యాల బ్లడ్ డోనార్స్ గ్రూప్ ద్వారా సమాచారం తెలుసుకున్న మల్యాల మండలం మద్దుట్ల గ్రామానికి చెందిన మహేష్ స్వచ్ఛందంగా స్పందించి జగిత్యాలలో బ్లడ్ బ్యాంక్ కి చేరుకొని రక్తం అందజేశాడు. ఈ సందర్భంగా మహేష్ ను పలువురు అభినందించారు.

# మందమర్రి పట్టణం లో సామూహిక గీతాలాపన



మన సాక్షి గొంతుక న్యూస్ : మందమర్రి : మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ కేంద్రంలో జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాల ప్రత్యేక ఉత్సవాలను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న నేపత్యంలో దేశ ప్రధాని నరేంద్రమోదీ పిలుపుతో భారతీయ జనతా పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షులు సప్పిడి నరేష్ ఆధ్వర్యంలో జాతీయ గీతం సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బియ్యాల సతీష్ రావు మరియు బిజెపి మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్ మరియు అందుగుల శ్రీనివాస్ పాఠశాల విద్యార్థులు, ప్రజలతో కలిసి సామూహిక వందేమాతర గేయం గీతాలాపన చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలను 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా నిర్వహించాలని దేశ ప్రధాని శ్రీ నరేంద్రమోదీ పిలుపునిచ్చారు, జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించిందని, ఆ తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందని, 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారని తెలిపారు ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు ది వి దీక్షితులు.మల్యాల రాజమల్లు.రోడ్డ మోహన్.దార రవి సాగర్.పట్టణ ప్రధాన కార్యదర్శి కర్రవుల వినయ్.పట్టణ ఉప అధ్యక్షులు శనివారం శ్రీనివాస్. గాదె రాములు.మరియు కొంతం రాజు.రంజిత్. కళ్యాణం శ్రీనివాస్. శేఖర్ . శంకర్.రమేష్.మల్లేష్.శ్రీధర్.ప్రవీణ్ వ్యాపార సంఘ నాయకులు . ఆటో యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ ఆరు మోసాల నిరసనగా సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆరు మోసాలకు నిరసనగా సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ.బుధవారం నుండి ప్రతి ఇంటికి వెళుతూ కాంగ్రెస్ చేసిన మోసాల గురించి వివరిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమం చెప్పడతాం అన్నారు.ఎన్నో పోరాటాల తర్వాత ఎన్నో ఆంక్షలు నడుమ సకల జనులు కొట్లాడి సాధించుకున్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం టిఆర్ఎస్ కాంగ్రెస్ పాలనలో ఆగమైంది. సుమారు పదేళ్ళు కెసిఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారు. ఆ తర్వాత మార్పు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పరిస్థితిని మరింత దిగజార్చింది. రాష్ట్రాన్ని ముందుకు నడిపించకపోగా. వెనకకు నడిపిస్తున్నది. హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకుండా రెండేళ్లగా ప్రజలను గోసపెడుతున్నది. ఈ రెండు పార్టీల తీరును పరిశీలిస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్. 'దొందు దొందే'అని తేలిపోయింది. తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఈ రెండు పార్టీలకు ఒకేసారి బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైంది. ఈ రెండు పార్టీల బండారని బయట పెట్టడానికి మన భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో సంతకాల సేకరణ ఉద్యమాన్ని ప్రారంభించింది. అందులో భాగంగానే మంగళవారం దానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ మల్యాల మండల కేంద్రంలో జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం. కిల్లెటి రమేష్. బొట్ల ప్రసాద్. గడ్డం నడిపి మల్లేశం. కటకం లత. హరీష్. నీలం రవి.పి రంజిత్. పులి సంకీర్త్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

స్టేషన్ ఘన్‌పూర్/ చిల్పూరు, నవంబర్ 25, (మనసాక్షి గొంతుక):ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్లలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం చిల్పూర్ మండలం రాజవరం ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. నిర్వాహకుల రిజిస్టర్ లను పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేమ శాతం రాగానే కొనుగోలు చేసి వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని అన్నారు. ట్యాబ్ లో వెంటనే ఎంట్రీ చేసి రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాలోకి నగదు జమ అయ్యేలా చూడాలని సూచించారు. ఇప్పటివరకు 1644 మంది రైతులకు 3.21 కోట్ల రూపాయల బోనస్ డబ్బులు జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన అధికారులు

మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్బోనకల్ మండల కేంద్రం నాగులవంచ గ్రామ పంచాయితీ జిపిఓ గా విధులు నిర్వహిస్తున్న షేక్ ఉద్దండు సాహెబ్ కుమారుడు షరీఫ్, మహా భూబి పెండ్లి సందర్భంగా పలువురు అధికారులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వివాహ కార్యక్రమంలో తాసిల్దార్ బాబ్జి ప్రసాద్,గిరధావర్లు ఏకవీర, జగదీష్ వివిధ గ్రామాల జిపిఓ లు,లాల్ జాన్ పాషా,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య,మండల బిజెపి సీనియర్ నాయకులు మద్దినేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు ఎల్లంపల్లి సతీష్,టిఆర్ఎస్ నాయకులు తోటకూరినాగేశ్వరరావు, అంబటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి





స్టేషన్ ఘన్‌పూర్, నవంబర్ 25, (మనసాక్షి గొంతుక):మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. మంగళవారం డివిజన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా సంఘాలకు బ్యాంక్ రుణాలపై వడ్డీ రాయితీ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎంపి, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 7మండలాలకు చెందిన 8178 మహిళా సంఘాలకు 17కోట్ల 36లక్షల బ్యాంక్ లింకేజి రుణాల వడ్డీ రాయితీ చెక్కులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రోత్సాహం అందిస్తే మహిళలు ఏదైనా సాధించగలరని తెలిపారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ మహిళలు ఏ పని చేసినా చిత్తశుద్ధితో చేస్తారని అందుకే ఏ రంగంలో అయినా విజయం సాధిస్తారని అన్నారు. జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ రిజ్వాన్ భాష, నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మహిళలు కుటుంబం గురించే ఎక్కువగా ఆలోచిస్తూ, ఓర్పుతో కుటుంబ బాధ్యతలు నెరవేరుస్తానని అన్నారు. మహిళల అభివృద్ధితోనే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో వసంత, ఆర్డివో డిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎపిఎంలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంకాల శేఖర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామంలో మంగళవారం ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం నాణ్యత లేని చీరలు పంపిణీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం చక్కని చీరలు పంపిణీ అందజేస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అర్హులైన వారికి రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంకాల శేఖర్ రెడ్డి, పట్నం శివశంకర్, గట్టు జంగయ్య, పట్నం మంగ, ఆర్క సురేష్, పొగాకు బిక్షపతి, కొట్టముల మల్లయ్య, ఇక్కే మహేందర్, గుంటి మహేందర్, లింగం, గ్రామ కార్యదర్శి రవి, గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల యాదగిరి, గ్రూప్ ఇన్చార్జీలు కొట్టముల శ్రీనివాస్, కొట్టముల రమాదేవి, దుంపల్లా లత తదితరులు పాల్గొన్నారు.

# బీసీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది



మన సాక్షి గొంతుక న్యూస్ : మంచిరియాల్ : రాష్టంలో వున్నా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఎన్నికల్లో వాగ్దానం చేసి కామరెడ్డిలో బిసి డిక్లరేషన్ ప్రకటించి ఎన్నికల్లో బీసీల ఓట్లతో అధికారాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ వందల సార్లు చట్టబద్ధంగా 42 శాతం బి సి రిజర్వేషన్లను కల్పిస్తామని 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు జరిపిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్గంలో రెండుసార్లు తీర్మానం కూడా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా అణిచివేసేందుకు ప్రభుత్వం జీవో 46 ను తీసుకువచ్చిందని మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరిగిన మంచిర్యాల జిల్లా శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్ర స్థాయిలో ఖండించారు బీసీ రిజర్వేషన్లను 22 శాతానికి తగ్గిస్తూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 46 ను వెంటనే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు బిసి రిజర్వేషన్లకు సంబంధించిన కేసు హైకోర్టు లో విచారణలో ఉండగానే 22 శాతం బి సి రిజర్వేషన్ల లో ఎన్నికలకు పోవాల్సిన అవసరం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం బీసీ సమాజానికి సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అన్యాయం చేసి అగ్రవర్ణాల వారికే ప్రాముఖ్యం ఇచ్చే కుట్రలో భాగమే ప్రభుత్వం 46 జీవో తీసుకువచ్చిందని ఈ సమావేశం ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టారు తక్షణమే 46 జీవోను ప్రభుత్వం రద్దు చేసి ఎన్నికల కన్నా ముందు కాంగ్రెస్ పార్టీ చేసిన వాగ్దానం ప్రకారం 42 శాతం బి సి రిజర్వేషన్లకు చట్టబద్రత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జిల్లా పద్మశాలి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు లేని యెడల అన్ని బీసీ సంఘాలతో పెద్ద ఎత్తున శాంతియుతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీసీల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారుఈ సమావేశంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య నాయకులు జంజిరాల నారాయణ,ఏ రాజేశం,డి లక్ష్మీనారాయణ, పి శ్రీనివాస్,అశోక్ వేముల,రాందాస్,సిహెచ్ రామస్వామి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నది..





**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ,వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.మధిర పట్టణం దెందుకూరి రోడ్ లోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్ నందు మంగళవారం నిర్వహించిన మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు.మధిర నియోజక వర్గం సంబంధించి 4782 మహిళా సంఘాలకు 4 కోట్ల 99 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాల సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మహిళలు ప్రాధాన్యతగా ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఇందిరాగాంధీ జయంతి నాడు ప్రారంభించి 4 రోజులలో దాదాపు 4 లక్షల చీరల పంపిణీ పూర్తి చేశామని అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 60 కోట్ల రూపాయలను మహిళా సంఘాలకు వడ్డి లేని రుణం పథకం క్రింద పంపిణీ చేశామని అన్నారు.జిల్లా వ్యాప్తంగా 19 వేల 670 ఎస్.హెచ్.జి.లకు 19 కోట్ల 27 లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణికి ఏర్పాటు చేశామని తెలిపారు.మధిర నియోజకవర్గ పరిధిలో ఇందిరా మహిళా డెయిరీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 250 పాడి పశువులు పంపిణీ చేశామని అన్నారు.ఇందిరా మహిళా డెయిరీ క్రింద పాడి పశువుల పంపిణీ రెండవ విడత త్వరలోనే ప్రారంభిస్తామని అన్నారు.బోనకల్ మండలంలో కోటి 75 లక్షలతో 9 ఎకరాల విస్తీర్ణంలో పాల ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసుకుంటున్నామని అన్నారు.2 కోట్ల వ్యయంతో 2 మెగా వాట్ల సామర్థ్యంతో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పించి ఉచితంగా బస్సు ప్రయాణం,500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు,రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పటిష్ట చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లు, రాష్ట్రానికి ఆదర్శంగా మధిర నియోజకవర్గ మహిళలు ఎదగాలని కలెక్టర్ సూచించారు.అనంతరం మధిర నియోజకవర్గంలోని మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీసీఇవో దీక్షారైనా,డిఆర్డిఓ సన్యాసయ్య,ఖమ్మం ఆర్డీవో నరసింహారావు,మధిర మండల తహసీల్దారు రాంబాబు,మధిర మార్కెట్ కమిటి చైర్మన్ బండారు నరసింహారావు,ఆత్మా కమిటి చైర్మన్ కర్నాటి కోటేశ్వరరావు, ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, సుధాకర్,చావా రామకృష్ణ రావు,సూరంశెట్టి కిషోర్, రామకోటేశ్వరరావు,మండల సమాఖ్య సభ్యులు, మహిళలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలకూడదు.



**జగిత్యాల జిల్లా నవంబర్ 25 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం గొల్లపెల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో బుధవారం నుండి ప్రారంభం కానున్న మల్లన్న దేవుని ఏడువారాలపాటు జరిగే జాతర ఉత్సవాల లో భాగంగా బందోబస్తు కి హాజరైన పోలీస్ సిబ్బందికి జగిత్యాల సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ డి. రఘు చందర్ ఆధ్వర్యంలో బ్రీఫింగ్ ఇవ్వడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ మాట్లాడుతూ జాతరకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అలాగే జాతరకు వచ్చే ప్రజలకు వచ్చేటప్పుడు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా వెళ్లాలని ,మితిమీరిన వేగంతో మరియు ఓవర్ లోడ్ తో వాహనాల్లో వెళ్లకూడదని సూచించినారు. అలాగే ప్రతి ఒక్కరూ పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరినారు. ఇట్టి కార్యక్రమానికి ధర్మపురి సిఐ ఏ.రామ్ నర్సింహారెడ్డి, గొల్లపెల్లి ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి, ధర్మపురి ఎస్ఐ, వెల్గటూరు.ఎస్సై మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయనికి ధూప దీప నైవేద్యం గా ఎండోమెంట్ నుండి అనుమతులు





**మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్**తొండల గోపవరం గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయం ధూప దీప నైవేద్యం క్రింద ఎంపిక చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ధన్యవాదములుతొండల గోపవరం గ్రామంలో గత 150 సంవత్సరాలుగా అతి పురాతన దేవాలయంగా ఉన్నటువంటి అభయాంజనేయ స్వామి దేవాలయం ను ధూప దీప నైవేద్యం గా ఎండోమెంట్ నుండి అనుమతులు రావడానికి విశేష కృషి చేసిన మధిర శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తొండల గోపవరం గ్రామ భక్తులు పెద్దలు మరియు మదిర మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ ఎంతోకాలంగా గ్రామస్తులు సహకారంతో అభయాంజనేయ స్వామి దేవాలయంలో నిత్య పూజలు జరుగుతుండేవి ఆర్థికపరమైన ఇబ్బందులు ఉండడంవల్ల గ్రామస్తులకు అది కష్టతరంగా మారుతున్న తరుణంలో భట్టి విక్రమార్క కృషితో ధూపదీప నైవేద్యం కింద ఆర్డర్ రావడం తో సంతోషం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు తొలి అభిషేకంగా మల్లు భట్టి విక్రమార్క కుటుంబానికి వేద పండితులు నరసింహమూర్తి ద్వారా అర్చన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఇకమీదట నిత్య ధూప దీప నైవేద్యం కు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందుతుందని తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు,మండల కిసాన్సెల్ అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి,మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ,గ్రామ పెద్దలు నల్లమల గాంధీ,వాసిరెడ్డి రవికుమార్,వాసిరెడ్డి కోటేశ్వరావు,వాసిరెడ్డి వెంకటరావు,నల్లమల బాబురావు,నల్లమల రామ్మోహన్రావు,చేబ్రోలు కృష్ణ నరెడ్ల వెంకటరెడ్డి,వి పిచ్చయ్య ఖమ్మంపాడు మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముప్పా వెంకయ్య బాబు, ములుగు బ్రహ్మాచారి,జంగాల వెంకటనారాయణ,అంగడాల భాస్కర్ రావు, బొబ్బిళ్ళ వీర్ల వెంకయ్య,బొబ్బిళ్ళ రాంబాబు, చేబ్రోలు లోకేష్,వాసిరెడ్డి సాయి,మహిళా భక్తులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ గూటికి చేరిన కాంగ్రెస్ నాయకులు...

**మన సాక్షి గొంతుక / తొర్రూర్ నవంబర్ 25.** తోరూర్ మండలం జీకే తండా కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బానోతు రాము, మాజీ ఎంసి చైర్మన్ గుగులోతు రాసు, పార్టీ సీనియర్ నాయకులు అజ్మీర సునీల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ లో చేరిన తోరూర్ మండల కాంగ్రెస్ నాయకులు, ఈ సందర్భంగా దయాకర్ రావు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు, అనంతరం దయాకర్ రావు మాట్లాడుతూ.. రాబోయే కాలం లో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కొరకు పాటుపడాలని అదేవిధంగా కార్యకర్తలను కంటి రెప్పల కాపాడుకుంటానని వారు అన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, సీనియర్ నాయకులు చామకూరి ఐలయ్య, నలమాస ప్రమోద్,కుర్ర శ్రీనివాస్, హనుమాన్ల ప్రదీప్ రెడ్డి, ఎస్కే అంకుస్, మన్యం రాములు,గుగులోతు రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిపై ఎప్పుడు పర్యవేక్షణ ఉండాలి.

**జగిత్యాల జిల్లా నవంబర్ 25 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకుమంగళవారం గొల్లపెల్లి మండలంలోని మల్లన్న పేట గ్రామంలో జరిగే శ్రీ మల్లికార్జున స్వామి (దొంగ మల్లన్న) ఏడువారాలపాటు జాతర ఉత్సవాలలో భాగంగా ఇక్కడికి విచ్చేసిన డీఎస్పీ డి రఘు చందర్ ఆధ్వర్యంలో ధర్మపురి సిఐ ఏ. రా%శీ%.నర్సింహారెడ్డి,గొల్లపెల్లి ఎస్సై ఎం. కృష్ణసాగర్ రెడ్డి. సిబ్బంది సమక్షంలో గ్రామాలలో తిరిగే ఆటోలకి ,స్కూల్ బస్సులకి గంజాయి గురించి అవగాహన కల్పిస్తున్న పోస్టర్లను అంటించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డిఎస్పి మాట్లాడుతూ యువత ఎలాంటి చెడు అలవాట్లకు బానిస కాకుండా ఉండాలన్నారు. అలాగే తల్లిదండ్రులు తమ పిల్లల నడవడిక పైన ఎప్పుడు పర్యవేక్షణ ఉండాలన్నారు. అలాగే మాదకద్రవ్యాల వాడకం వలన జరిగే అనర్థాలను ప్రజలకు వివరించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా దాదాపు 100కు పైగా ఆటోలకు మాదకద్రవ్యాల వాడకం వల్ల జరిగే అనర్థాల అవగాహన పోస్టర్లను అంటించడం జరిగినది.

# మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది



**మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:ఇబ్రహీంపట్నం** మండల పరిధిలోని తులేకాలన్ (పేతుళ్ళ) గ్రామంలో ఇందిరమ్మ చీరాల పంపిణీ ప్రారంభం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇబ్రహీంపట్నం మండల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోడూరి రమేష్ పాల్గొని, మాట్లాడుతూ మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని,మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని,ఆయన అన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని మహిళను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. గతంలో కన్నా నాణ్యమైన చీరలను కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని పథకాలను ప్రజా ప్రభుత్వం పూర్తి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లే తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో కూరుకు పోయిందని విడతల వారీగా నిధులు మంజూరు చేస్తూ ప్రతి పథకం అమలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ సెక్రటరీ మల్లేష్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ జక్కుల మల్లేష్, భాగ్యమ్మ, గంగమ్మ, మమతా, గ్రామ మహిళలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ లను మర్యాదపూర్వక కలసిన టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు



**జగిత్యాల జిల్లా నవంబర్ 25 మనస్సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)**జగిత్యాల పట్టణ కేంద్రంలో టాక్సీ డ్రైవర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నుకున్న సందర్భంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు నందయ్య మర్యాదపూర్వకంగా కలిశారు, నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సంజయ్ కుమార్, జీవన్ రెడ్డి, నందయ్య శుభాకాంక్షలు తెలిపారు టాక్సీ డ్రైవర్లకు అండగా ఉంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సురుగు వెంకటేష్. రమేష్. తిరుపతి రఫీ. జోసఫ్. రాము. బెంజి. భాస్కర్. సాయి. హరీష్. తరుణ్. రాజు. సాయి. నగేష్. ప్రవీణ్. సునీల్ తదితరులు పాల్గొన్నారు

# యాదవ కమిటీ హాల్ నిర్మాణానికి భూమి పూజ...



మన సాక్షి గొంతుక/తొర్రూరు నవంబర్ 25.తొర్రూరు మండలం చెర్లపాలెం గ్రామ యాదవ కులస్తుల అకాంక్షగా నిలిచిన యాదవ కమిటీ హాల్ నిర్మాణానికి మంగళవారం భూమిపూజ వేడుక ఘనంగా జరిగింది. గ్రామ యాదవ పెద్దలు, యువకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ యాదవ నాయకుల పిలుపు మేరకు అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్ పర్సన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డికి ఘనస్వాగతం పలికి, పూలదండలతో సత్కరించారు. ఎన్నాళ్లుగానో ఎదురు చూస్తున్న మా సమాజ అభివృద్ధి కల నేడు సాకారం అవుతుండటం తనందరికీ గర్వకారణమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అనుమాండ్ల మాధవరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, తొర్రూరు ఎఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ...మా తాతగారి పేరు మీద, నేను పుట్టి పెరిగిన గ్రామానికి సేవ చేసే అవకాశం రావటం నా అదృష్టం అని చెర్లపాలెం గ్రామ అభివృద్ధికి ఎప్పుడైనా అవసరమైతే ముందుండి పనిచేస్తాను అని తెలిపారు. యాదవ సమాజ స్థిరాభివృద్ధికి ఈ కమిటీ హాల్ ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కాకిరాల హరి ప్రసాద్,కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుంచు సంతోష్, మండల నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అనుమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి, మహేందర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు బీరెల్లి మహేందర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కొత్త శ్రీధర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, చిట్టి మల్ల మహేష్, హనుమాన్ల ప్రవీణ్ రెడ్డి, ఎద్దు మహేష్ యాదవ్,మాజీ వార్డు సభ్యులు గజ్జి యాకయ్య, వెంకన్న, రామచంద్రు, సింగారపు యాకన్న, వీరస్వామి, కిరణ్ రెడ్డి, రూపురెడ్డి, బుచ్చిరెడ్డి పాటు శ్రీకృష్ణ యాదవ సంఘం అధ్యక్షులు గజ్జి దర్గయ్య, మాజీ అధ్యక్షుడు గజ్జి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.





# బీసీలకు 42 శాతం
## రిజర్వేషన్ కేటాయించాలి...

మన సాక్షి గొంతుక /తొర్రూర్ నవంబర్ 25.మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణ కేంద్రంలో బీసీలకు 42% రిజర్వేషన్ కేటాయించాలని బీసీ జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక విశ్రాంతి భవనం నుండి గాంధీ చౌరస్తా మీదిగా బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంటలెక్చువల్ ఫోరం కార్యదర్శి డాక్టర్ కురపాటి రమేష్,వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ చందా మల్లయ్య, ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి జిల్లా చీఫ్ కోఆర్డినేటర్ కె వీరస్వామి, జిల్లా కోఆర్డినేటర్ మండల శ్రీరాములు సంయుక్తంగా మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను చేసి 9వ షెడ్యూల్లో చేర్చిన తర్వాతనే స్థానిక ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తూ లేనియెడల రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీల అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీకి వెళ్లి రాబోయే శీతాకాల పార్లమెంటు సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టే విధంగా ఉద్యమాలను చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాంపాక సుధాకర్,అనపురం వెంకన్న,చీకటి రమేష్,సముదాల సోమయ,పొదునూరి సధాకర్, కస్తూరి పులేంధర్,కొత్తూరి రమేష్,కుమాస్వామి, బేరిషిట్టే అల్లా బాబు,పుప్పాల ముధీకాకర్,దోనికి అయిలయ్య,చిట్యాల శంకర్,కొండీ మాకయ్య,బావి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 26 నుండి డిసెంబర్ 6 వరకు 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు,



మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం76వ రాజ్యాంగ దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణబొంకూరి మధు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, పులి మోహన్ కన్వీనర్ తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం 76 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా ఈనెల 26 నుండి అంబేద్కర్ పరమపదించిన డిసెంబర్ 6వ తేదీ వరకు పెద్దపెల్లి జిల్లా వ్యాప్తంగా 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు వెల్లడించారు, మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో 76వ రాజ్యాంగ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ కన్వీనర్ పులిమోహన్,, వారు మాట్లాడారు బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే భారతదేశం లోని అన్ని వర్గాలకు అన్ని కులాలకు అన్ని మతాలకు సమ న్యాయం జరుగుతుందన్నారు, సామాజికంగా ఆర్థికంగా విద్యాపరంగా సాంస్కృతికంగా రాజకీయంగా చైతన్యవంతులు కావాలన్న కాంక్షతో నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ అహర్నిశలు శ్రమించి భారత రాజ్యాంగాన్ని రాశారన్నారు భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 76 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా, ఈనెల 26 నుండి బాబాసాహెబ్ అంబేద్కర్ మరణించిన డిసెంబర్ 6 వరకు పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాలు మూడు మున్సిపాలిటీలు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో 76వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామన్నారు, జిల్లా కేంద్రంతో పాటు ఆయా మండలాలలో నిర్వహించే వేడుకలకు దళిత అనగారిన బహుజన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు,, ఈనెల 26న గోదావరిఖని పట్టణంలోని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వారు వెల్లడించారు కార్యక్రమాన్ని కార్మికులు మహిళలు అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు, ఈ విలేకరుల సమావేశంలో , సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్ జాతీయ ఉపాధ్యక్షులు కాంపల్లి సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, జిల్లా కో కన్వీనర్లు, ఆకునూరి బాల అంకుష్ గద్దల శశిభూషణ్, బూడిద సమ్మయ్య, దాసరి రామస్వామి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్, బూడిద మహేందర్, కో కన్వీనర్లు, పంజా అశోక్, గొర్రె నర్సింగరావు, సీనియర్ నాయకులు యాసర్ల చిరంజీవి,, బొచ్చు శంకర్, శనిగరపు పోచయ్య, బోట్ల స్వామి, అంబటి కనకయ్య, దొమ్మటి శేఖర్, ఎండి నవాబు, గంగారపు బ్రహ్మయ్య, సోమిడి రాము,కే రాములు, తదితరులు పాల్గొన్నారు,



## నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేంతవరకు
# కేంద్ర ప్రభుత్వం పై ఆందోళనలు చేపడతాం.

మన సాక్షి గొంతుక మైనింగ్ ఏరియా గోదావరిఖనిగనులు డిపార్ట్మెంట్ లలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన కార్మిక సంఘాలు, కార్మికులు.కేంద్ర ప్రభుత్వం నవంబర్ 21 నుండి దేశంలో అమలు చేయడానికి 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ప్రవేశపెట్టినందుకు వ్యతిరేకంగా మంగళవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు డిపార్ట్మెంట్ లలో ఏఐటియుసి, ఐఎన్టీయుసి, సిఐటియు మరియు టిబిజికెఎస్ యూనియన్ ల కేంద్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని గనులు డిపార్ట్మెంట్ లలో కార్మిక సంఘాల నాయకులు కార్మికులకు నల్ల బ్యాడ్జీలు పెట్టి, అధికారుల కు వినతి పత్రాలు ఇచ్చి నిరసన వ్యక్తం చేయడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిడికె 2వ ఇంక్లైన్ లో జరిగిన నిరసన కార్యక్రమం లో పాల్గొన్న అనంతరం మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా తన మంద బలంతో పార్లమెంటు లో కార్మిక చట్టాల సవరణ పేరు తో బిల్లు ను ప్రవేశ పెట్టి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని ఆయన ఆరోపించారు. నాలుగు లేబర్ కోడులను నవంబర్ 21 నుండి అమలు చేయడానికి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఈ గెజిట్ నోటిఫికేషన్ ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి చేస్తుందని ఆయన విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న సంఘటిత, అసంఘటిత కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కనీస వేతనం అమలు కావని, ఏదైనా కార్మిక సమస్యల పై సమ్మె చేసే హక్కు కోల్పోతారని, కార్మికుల కు వేతనాల పెంపు కోసం యాజమాన్యం తో చర్చించే హక్కును కూడా లేకుండా చేశారని ఆయన ఆరోపించారు. లేబర్ కోడుల పేరుతో కార్మిక వర్గం పై కేంద్ర ప్రభుత్వం దాడి అని, ఇది అప్రజాస్వామికం అని, హక్కుల ను కాలరాయడమేనని ఆయన ఆరోపించారు. దేశంలో ఉన్న బడా పారిశ్రామిక సంస్థలకు, ప్రైవేటు సంస్థ లకు అనుకూలంగా లేబర్ కోడులను ప్రవేశ పెట్టారని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని గతంలో ఉన్న 29 కార్మిక చట్టాలను యథావిధిగా కొనసాగించాలని లేకుంటే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఒక్క తాటి పై నిలిచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా నవంబర్ 26 న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు, సాయంత్రం 4 గంటలకు ఆర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా ఏర్పాటు చేయనైనదని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు మాదన మహేష్, బోగ సతీష్ బాబు, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, అజీం పాషా, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, గొడిశల నరేశ్, చెప్యాల భాస్కర్, పొన్నం రంజిత్, దొంత సాయన్న, బండి మల్లేష్, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు, ఏవిఎస్ ప్రకాశ్, ఇజ్జగిరి రాజు దాసరి అనిల్, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి లేకుంటే మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడతాం.




మన సాక్షి గొంతుకగోదావరిఖని పట్టణం. కూరగాయల మార్కెట్ లో నల్ల జెండాల తో కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసిన హమాలీ కార్మికులు.ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్.నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని కూరగాయల మార్కెట్ లో ఏఐటియుసి అనుబంధ హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల పై హమాలీ కార్మికులు నల్ల జెండాల తో మోడీ ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం జరిగిన ఈ నిరసన కార్యక్రమం లో ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో బలం ఉందని, ఇటీవల బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం లోకి వచ్చామనే అహంకారంతొ తన మంద బలంతో కార్మిక వర్గం దశాబ్దాల పాటు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడు లుగా విభజించి నవంబర్ 21 నుండి అమలు కోసం నోటిఫికేషన్ జారి చేసి దేశంలో ఉన్న కోట్ల మంది సంఘటిత, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికుల కు బిజేపి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని ఆయన విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని లేకుంటే బిజేపి నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐటియుసి తో మిగతా అన్ని కార్మిక సంఘాల ను కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. అదేవిధంగా నవంబర్ 26 జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు కండె లక్ష్మయ్య, రాంచందర్, జానీమియ, బండారి రవి, గాలి పెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన మండల ప్రజా పరిషత్ అధికారి సుమలత



మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం పెద్దంపేట రాయదండి గ్రామాలలోని అభివృద్ధి పనులను మండల ప్రజా పరిషత్ అధికారి సుమలత పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా పరిషత్ అధికారి మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులను పరిశీలించి, గ్రామాలలో అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతున్నాయా లేదా గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయి గ్రామాలలో ఎలాంటి సమస్య ఉన్న తమకు చెప్పమని ప్రజలను కోరడం జరిగింది. దీనిలో భాగంగానే రాయకండి గ్రామంలోని ప్రైమరీ పాఠశాల, అంగన్వాడి కేంద్రంను సందర్శించి శితిలా అవస్థకు చేరుకున్నటువంటి ప్రైమర్ స్కూల్, అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి, వాటికోసం అక్కడ ఉన్నటువంటి అధికారులను, ప్రజలను అడిగి తెలుసుకోగా వారు గతంలో నూతన భవనాలకు ప్రపోజల్ పెట్టడం జరిగిందని దానికి అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలోనే నూతన భవనాలను నిర్మించడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రజాపరిషత్ అధికారి మీకు నూతన భవనాలను త్వరలోనే నిర్మించే విధంగా చూస్తానని తెలుపుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లను, ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కి సంబంధిత వివరాలను అడిగి తెలుసుకుని ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిచేయాలని అధికారులకు తెలియపరస్తు, గ్రామ ప్రజలకు గ్రామ సమస్య ఎలాంటి సమస్య వచ్చిన మాకు తెలియపరిస్తే మీ సమస్యను వెంటనే పరిష్కారం చేస్తానని మండల ప్రజాపరిషత్ అధికారి సుమలత తెలిపారు. అనంతరం నూతనంగా వచ్చినటువంటి మండల ప్రజా పరిషత్ అధికారి సుమలతకు గ్రామపంచాయతీ కార్యదర్శి హరీష్, గ్రామ సిబ్బంది, రాయదండి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ధర్మాజీ కృష్ణ శాలువలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రజాపరిషత్ అధికారి సుమలత, పంచాయతీ కార్యదర్శి హరీష్, తాజా మాజీ సర్పంచ్ ధర్మాజీ కృష్ణ, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు సందర్భంగా నిత్యవసర వస్తువుల పంపిణీ కార్యక్రమం





మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నాగార్జున సాగర్ నియోజకవర్గంఅనుముల మండలం న్యూ కంబాల శీవలీల ఫౌండేషన్ మరియు అమీర్ అలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో హాలీయా పట్టణ సి. ఐ సతీష్ రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకొని ఒక కుటుంబానికి బియ్యం నిత్యవసర సరుకులు అందించటం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్న కంబాల శీవలీల మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మానవాత దృకృధం తో తమ కుటుంబ సభ్యుల పుట్టినరోజు వివాహ వార్షికోత్సవ సందర్భంగా సమాజసేవ చేసేందుకు ముందుకు రావలని కోరారు అమీర్ అలి గౌస్ బాబ సి. ఐ సతీష్ రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# గడపగడపకు వెళ్లి బిఆర్ఎస్ అభివృద్ధిని వివరించాలి

మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్ :జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జిలు జనగామ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి మరియు జనగామ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్,మాజీ కౌన్సిలర్ మారబోయిన పాండు,బిఆర్ఎస్ జనగాం పట్టణం యూత్ ప్రెసిడెంట్ ఉల్లెంగుల సందీప్,బీఆర్ఎస్ జనగామ మండల అధ్యక్షుడు బైరగోని యాదగిరి,రైతు సమితి మండల అధ్యక్షులు బురెడ్డి ప్రమోద్ రెడ్డి,సీనియర్ నాయకులు ఎడ్ల శ్రీనివాస్ జనగామ మండలంలోని ఛీటకోడూరు,చౌడారం, మరిగడి గ్రామంలో నాయకులు,కార్యకర్తలతో సన్నహాక సమావేశ%శీ% ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలి.ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు.రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.

# నూతన వధూవరును ఆశీర్వదించిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు యన్ సీ యమ్ ఫౌండేషన్ అధ్యక్షులు



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గంతిరుమలగిరి సాగర్ మండలం అల్వాల ఎక్స్ రోడ్డు నందు శుభం పంక్షన్ హాల్ లొ పంగవానికుంట గ్రామానికి చెందిన నాగార్జునసాగర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నాశ బోయిన వెంకటేశ్వర్లు లక్ష్మమ్మ కుమార్తె కార్తీక ముదిరాజ్ శ్రీశైలం ముదిరాజ్ వివాహ కార్యక్రమంలో యన్ సీ యమ్ ఫౌండేషన్ చైర్మన్ నల్గొండ ఆంజనేయులు, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు,బి యస్ పి జిల్లా అధ్యక్షులు రావులపాటి రవిశంకర్, ఏసురాజు, నర్సింగ్ శ్రీను గౌడ్, బైరి నర్సింహ,తెలంగాణ నాగార్జున సాగర్ నియోజకవర్గం రాజ్యాధికారం పార్టీ నాయకులు కాసుల అజయ్ పాల్గొని ఆశీర్వదించారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం



చేగుంట మన సాక్షి గొంతుక న్యూస్ స్టాలిన్ నర్సింలు నవంబర్ 25చేగుంట మండల పరిధిలో లిదుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వచ్చిన సీఎంఆర్ఎఫ్ చెక్కులనుబి వారి ఆదేశాల మేరకు, చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్, ఆధ్వర్యంలో బాధితులకు బి. కొండాపూర్ గ్రామనికి చెందిన, నర్రవుల లచవ్వ కు 24000 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి, మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సింలుయువనాయకులు సంద్రుగుశ్రీకాంత్ , మండల కాంగ్రెస్ ఎస్ టి సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, బి కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్, మాజీ ఉప్పసర్పంచ్ రమేష్ గుప్త, మహేశ్, తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి లో లేబర్ కోడుల పత్రాలను దగ్ధం చేసిన కార్మిక సంఘాలు నాలుగు లేబర్

# కోడులను రద్దు చేయాలని డిమాండ్...



మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణంనాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం అర్జీ వన్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు అందరు నల్ల బ్యాడ్జీలు ధరించి, లేబర్ కోడుల పత్రాలను దగ్ధం చేసి కేంద్ర ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు... అనంతరం ఎస్ ఓ టూ జనరల్ మేనేజర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కార్మిక సంఘాల నాయకులు ఇజ్జగిరి రాజు, జబ్బార్, సాయి రెడ్డి, వడ్డెపల్లి శంకర్ లు పేర్కొన్నారు.

# వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ విజయ్ కుమార్ కు ఘన సన్మానం...



మన సాక్షి గొంతుక /తొర్రూరు నవంబర్ 25. నూతన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ 101 డిస్ట్రిక్ట్ గవర్నర్ గా 2026 సంవత్సరమునకు నూతనంగా ఎన్నికైన గౌరవనీయులు వాసవియన్ మంచాల విజయ్ కుమార్ తొర్రూరుకు విచ్చేసిన సందర్భంగా సి ఎన్ కే ఇన్ఫ్రా డెవలపర్స్ కార్యాలయం లో క్లబ్ అధ్యక్షుడు శ్రీ చిదిరాల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో విజయకుమార్ గారిని శాలువా తో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు శ్రీ ప్రొద్దుటూరు గౌరీ శంకర్ , వాసవి క్లబ్ జిల్లా వైస్ గవర్నర్ గోపారపు రామ ఉపేందర్ , వాసవి క్లబ్ ఆర్సి బిజ్జాల అనిల్ కుమార్, తొర్రూరు వాసవి క్లబ్ అధ్యక్షుడు శ్రీ చిదిరాల నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఇమ్మడి రాంబాబు , కోశాధికారి గోపారపు నిరంజన్, వాసవి క్లబ్ బాధ్యులు బిజ్జాల వెంకటరమణ , బోనగిరి వేణు మాధవ్, మహంకాళి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు, వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే




**సత్తుపల్లి నవంబర్ 25, మన సాక్షిన్యూస్ :రాంబాబు.** సత్తుపల్లి పట్టణం యం ఆర్ గార్డెన్ లో,మహిళా సాధికారత దిశగా ముందుకు.మహిళలని కోటీశ్వరులు చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.ఇది ప్రజా ప్రభుత్వం మహిళల, రైతుల పక్షపాతి.సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి. ఇందిరా మహిళా శక్తిచీరలతో హాజరైన డ్వాక్రా మహిళలు, గ్రామ దీపికలు. యం ఆర్, గార్డెన్స్ లో, జరిగిన స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న సత్తుపల్లినియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించి 4,67,35,000 రూపాయల చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న రాష్ట్ర ప్రభుత్వసంకల్పానికి నిదర్శనంగా మరోసారి రాష్ట్రంలోని మూడు లక్షల 50 వేల స్వయం సహాయక మహిళా సంఘాలకు 304 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించనున్నదిఇందుకుగాను మంగళవారం ఒకేరోజు రాష్ట్రవ్యాప్తంగావడ్డీ లేని రుణాలను మూడో విడత అందించేందుకు శ్రీకారం చుట్టింది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండుసార్లు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన విషయం తెలిసిందే. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని, వారి కాళ్ళ మీద వారిని నిలబడేలా తీర్చిదిద్ది కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు, తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేందుకు చర్యలు తీసుకుంటామన్న ప్రజా ప్రభుత్వ హామీ మేరకు మహిళలకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పిస్తున్నది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, 500 రూపాయలకు గ్యాస్,ఇందిరమ్మ ఇల్లు, వడ్డీ లేని ఋణం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి శ్రీ రేవంత్ రెడ్డి.ఆధ్వర్యంలో పథకాలు అందుతున్నాయి అని తెలిపారు.మహిళా సంఘాల కు పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టే పనిని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులను అప్పగించింది. బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలను కల్పించడం, ఇటీవల కాలంలో పెట్రోల్ బంకుల నిర్వహణను కూడా మహిళలకు అప్పగించింది. అంతేకాక ప్రతి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన ప్రాంతాలలో మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయడమే కాకుండా, వికలాంగులు, జెండర్ సమస్యల కోసం సామాజిక కార్యక్రమాల నిర్వహణను, గ్రామ సంఘాలకు, మండల సమాఖ్యలకు భవనాల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కల్పిస్తున్నది అని తెలిపారు.

ఇందులో భాగంగానే ప్రతి సంవత్సరం మహిళలకు వడ్డీ లేని రుణాలను పెద్ద మొత్తంలో ఇస్తున్నారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి, చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఏఎంసీ, చైర్మన్ భాగం నీరజ చౌదరి, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి,సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల లు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, లు, ఎమ్మెస్ లు, లు, ఏటీఎంలు లు, గ్రామ దీపిక లు, 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు,జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దశాబ్దాల నిరీక్షణ ముగిసింది-నంచర్ల-జూలపల్లి రహదారికి 700 లక్షల నిధులు మంజూరు



**మన సాక్షి గోంతుక న్యూస్// మహమ్మదాబాద్ ప్రతినిధి:** మహబూబ్‌నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న నంచర్ల ఎక్స్‌రోడ్%–%జూలపల్లి%–%కోల్‌బాయి తాండా రహదారి సమస్యకు చివరికి పరిష్కారం దొరికింది. గ్రామాల మధ్య ప్రధాన అనుసంధానంగా ఉండే ఈ రహదారి గుంతలతో నిండిపోవడంతో పల్లె ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. రోగులను ఆస్పత్రులకు తరలించటం, విద్యార్థులు పాఠశాలలకు చేరుకోవడం, రైతులు పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తీసుకెళ్లడం వంటి ప్రతి విషయంలోనూ ప్రజలు తీవ్రంగా బాధ పడుతున్న కష్టాలు అసహనానికి చేరాయి.ఈ రహదారి కోసం ఎన్నో ఏళ్లుగా గ్రామస్థులు ధర్నాలు, రాస్తారోకోలు, విజ్ఞప్తులు చేసినా ఫలితం లేకపోవడంతో ప్రజల్లో నిరాశ నెలకొన్నది. ఈ నేపథ్యంలో పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి సమస్యను చక్కగా అర్థం చేసుకుని ప్రభుత్వంతో చేపట్టిన అనుసంధాన ప్రయత్నాల ఫలితంగా 700 లక్షల రూపాయల భారీ నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభంకానుండటంతో ప్రాంతీయ ప్రజల్లో కొత్త ఆశలు మేల్కొన్నాయి.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ మాట్లాడుతూ “జూలపల్లి, కోల్‌బాయి తాండా ప్రజల ఎన్నేళ్ల కల నేడు నెరవేరుతోంది. ఎమ్మెల్యే గారి కృషి వల్ల ఈ రహదారి అభివృద్ధికి ముందడుగు పడింది. ప్రజల తరఫున రామ్మోహన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం” అని అన్నారు. గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు కూడా ఈ నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ, రహదారి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు.ఈ రహదారి అభివృద్ధి పూర్తయితే మండలంలోని దూర ప్రాంతాలకూ రవాణా సులభంగా మారి, ఆర్థిక, విద్యా, వైద్య రంగాల్లో గ్రామాల అభివృద్ధికి కొత్త దశ ప్రారంభమవుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ...

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి...



**మన సాక్షి గొంతుక /తొర్రూరు నవంబర్ 25.**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మత్స్యపంపక అభివృద్ధి కోసం చేపట్టిన ప్రత్యేక చర్యలలో భాగంగా, మత్సశాఖ 100 శాతం రాయితీతో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమం తొర్రూర్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరై చేప పిల్లలను చెరువులో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన ఈ పథకం ద్వారా ప్రాంతంలోని మత్స్యకార కుటుంబాలు, గ్రామీణ రైతుల ఆదాయం పెరిగే అవకాశం ఉందని, చెరువుల అభివృద్ధి చేపల ఉత్పత్తి పెంపుతో పాటు స్థానిక మత్స్యకార కుటుంబాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని తెలిపారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి,టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలు సస్య శ్యామల అభివృద్ధికి, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకువస్తున్న పథకాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఉచిత చేపపిల్లల పంపిణీ గ్రామీణ జీవనా ధారాలను దృఢపరచే కార్య క్రమమని అభి ప్రాయపడినారు.ఈ కార్యక్రమానికి గ్రామస్థులు, మత్స్యకార సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారువేం నరేందర్ రెడ్డి ని జనగామ డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి,టీపీసీసీ మెంబెర్ డా.లక్ష్మీనారాయణ నాయక్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు.పార్టీ బలోపేతం,స్థానిక సంస్థలలో అత్యధిక స్థానాలు గెలవాలని పలు అంశాలపై చర్చించి నట్లు తెలిపారు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

## బిసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి.



**మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నాగార్జున సాగర్ నియోజకవర్గం** నాగార్జున సాగర్ నియోజకవర్గం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు సిద్ధం కావాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాగార్జునసాగర్ నియోజకవర్గ కాసుల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని లేకపోతే ఎన్నికల బహిష్కరిస్తామని తెలంగాణ మలి దశ బీసీ ఉద్యమకారుడు కాసుల అజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

## లబ్ధిదారులకు అందజేసిన తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్.



**మన సాక్షి గొంతుక గోదావరిఖని పట్టణం**మంగళవారంజరిగిన కార్యక్రమంలో రామగుండం లోని పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ ప్రభుత్వంసీఎం రేవంత్ రెడ్డి పేద ప్రజలకు అపర్ణాస్తం అందించాలని సంకల్పంతో పేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం కోసం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు తాజా మాజీ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్ చేతులమీదుగా లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగింది..

### కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానానికి

## ఉత్సవ కొత్త కమిటీ నియామకం

**మన సాక్షి గొంతుక, కొమురవెల్లి:** సిద్ధిపేట జిల్లా కొమురవెల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంనకు కొత్త ఉత్సవ కమిటీను ఎండోమెంట్స్ శాఖ 25 నవంబర్ 2025 తేదీతో నియమించిందని కమిషనర్ కార్యాలయం విడుదల చేసిన ఉత్తర్వుల్లో తెలిపింది. ఈ కమిటీ పదవీకాలం 10 డిసెంబర్ 2025 నుంచి 21 మార్చి 2026 వరకు అమలులో ఉంటుంది. ఈ సందర్భంగా దేవస్థానంలో జరగబోయే 14 డిసెంబర్ కళ్యాణ మహోత్సవం, అనంతరం జరిగే జాతర బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు ఈ కమిటీ పర్యవేక్షణ బాధ్యతలు చేపడుతుంది. ఉత్సవ కమిటీ నియామకం తెలంగాణ చారిటబుల్ అండ్ హిందూ రీలిజియస్ ఇన్స్టిట్యూషన్స్, ఎండోమెంట్స్ యాక్ట్, 1987 నిబంధనల ప్రకారం జారీ చేయబడింది. ఉత్సవ కమిటీ చైర్మన్ గంగం నర్సింహా రెడ్డి తండ్రి ప్రతాప్ రెడ్డి కాగా సభ్యులు చికిరి కోమరయ్య తండ్రి లింగు మల్లయ్య, మెరుగు నరేష్ గౌడ్ తండ్రి బాల్‌రాజ్ గౌడ్, పల్లె మహేష్ తండ్రి పల్లె చిన్న మల్లయ్య, వంగరి వరలక్ష్మి భర్త నాగరాజు, నంగునూరి సత్యనారాయణ తండ్రి వెంకటయ్య, కటం శ్రీనివాస్ తండ్రి మల్లయ్య, సర్ల లింగం తండ్రి యాదయ్య, పయ్యావుల ప్రవీణ్ కుమార్ యాదవ్ తండ్రి నర్సింహా యాదవ్, అలుగల మల్లేశం తండ్రి చందరయ్య, బొచ్చు ఎల్లయ్య తండ్రి రాజయ్య, గొరిగె రవి తండ్రి యాదగిరి లు నియమితులు అయ్యారు.